1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

సోమవారం | డిసెంబర్ 11,2023 | www.navatelangana.com

మంత్రి కోమటిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా పదవి భాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సచివాలయంలోని ఆయన చాంబర్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ ఛైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.



మోతె ప్రెస్‌క్లబ్ మండలకమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-మోతె

మండలప్రెస్‌క్లబ్ ప్రింట్‌మీడియా కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షునిగా అనంతులు ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా బత్తిని వెంకటేశం, లంగిశెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా జిల్లాపల్లిశివకృష్ణ, కారింగుల స్టాలిన్, కోశాధికారిగా కందిబండ గోపి, కార్య దర్శులుగా భానోతు నెహ్రు, గునుగంటి నాగరాజు, గౌరవ సలహాదారులుగా పోటు ఉపేందర్‌రావు, గౌరవ అధ్యక్షులుగా కాంపాటి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన మండల అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సహచర మిత్రుల సలహాలతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



కొత్త రేషన్ కార్డులు వచ్చేనా.. ?

- ఆశలు పెట్టుకున్న నవదంపతులు
- పెండింగ్‌లో లక్షలాది దరఖాస్తులు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ చూపేనా..?

నవతెలంగాణ-మిర్యాలగూడ

చేర్పులు.. మార్పులు లేక ఇబ్బందులు

కొత్త రేషన్ కార్డుల మంజూరులో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కొత్త కార్డులు పొందేందుకు కొందరు ఉన్న కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవడంతో పాటు పిల్లల పేర్లు చేర్పించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏళ్ల తరబడి ఆన్లైన్ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేర్పులు మార్పులు కాకపోవడంతో పాటు పిల్లల పేర్లు రేషన్ కార్డులు ఎక్కకపోవడంతో తల్లిదండ్రులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. కరోనా సమయంలో 2020లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన నిత్యవసర వస్తువులు, నగదు సహాయం, రేషన్ కార్డు లేని కారణంగా వందల కుటుంబాలు నష్టపోవాల్సి వచ్చింది. 2021లో జూలైలో అప్పటి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసినట్టు చేసి అర్ధాంతరంగా ఈ ప్రక్రియను నిలిపివేసింది. కనీసం ఎన్నికల ముందు అయినా రేషన్ కార్డులు ఇస్తారని ఆశపడ్డ వారికి నిరాశే ఎదురైంది. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ఆయా సామాజిక వర్గాలకు లక్ష రూపాయల సహాయం డబుల్ బెడ్రూం ఇల్లు, కళ్యాణి లక్ష్మి వంటి పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల రేషన్ కార్డు లేని వారు అనర్హులుగా మిగిలిపోయారు.

> రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో సామాన్య ప్రజల్లో కొత్త ఆశలు చిగురుస్తున్నాయి. ఆరు గ్యారెంటీల పథకాలతో అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలు అమలుపరచడంలో రేషన్‌కార్డులు కీలకంగా మారనున్నాయి. 2014 తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ నిలుచుకోవడంతో రేషన్ కార్డుల కోసం కొత్తగా పెండ్లి అయిన నవ దంపతులు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డులు లేని కారణంగా గత ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోయారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వంలో సంక్షేమపథకాలు అందాలంటే తప్పనిసరిగా రేషన్ కార్డులు ఉండాల్సిందే. ఈ తరుణంలో ఈ ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేస్తుందని ఆశతో సామాన్య ప్రజలు ఎదురుచూస్తున్నారు.

భారీగా పెండింగ్‌లో దరఖాస్తులు



కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం, రేషన్ కార్డుల్లో చేర్పులు.. మార్పులు, పిల్లల పేర్లు నమోదు చేయడంలో ప్రభుత్వ అనుమతించకపోవడంతో భారీగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా 10.07 లక్షల కార్డుదారులు ఉన్నారు పాత కార్డులో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లు చేర్పడానికి వీలుగా పౌరసరఫరాల శాఖకు 63,691 దరఖాస్తులు అందగా, 39,874 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏండ్లుగా కార్డులు జారీ ప్రక్రియ నిలిచిపోవడంతో అనేకమంది పేదలు అర్హులకు సంక్షేమ ఫలాలు అందగా తీవ్రంగా నష్టపోయారు.

మంత్రి చొరవ చూపేనా...?

పౌరసరఫరాల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా కొత్త రేషన్ కార్డుల జారిపై సామాన్య ప్రజల్లో ఆశలు చిగురించాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మంజూరు చేయబోయే ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ?2,500తో సాయంతోపాటు సన్న బియ్యం పంపిణీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం తోపాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం లభిస్తాయని అనేక కుటుంబాలు కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయి. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తారని సామాన్య ప్రజలు ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా రేషన్ కార్డులో చేర్పులు మార్పులు, కుటుంబ సభ్యుల పేర్లను చేర్చుకునేందుకు అవకాశం కల్పిస్తారని త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

కార్తీకమాసంతో పెరిగిన రద్దీ

దర్శనానికి 3గంటల పైనే

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఆదివారం కావడంతో భక్తులరద్దీ భారీగా పెరిగింది. కార్తీకమాసం కావడం దీనికి తోడు ఆదివారం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు.స్వామి వారి దర్శనానికి భక్తులు తెల్లవారుజాము నుండే బారులు తీరారు. స్వామివారి దర్శనానికి 3గంటలకు పైగా సమయం పడుతుంది. ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. శనివారం కూడా రెండవ శనివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. పూజలు, వ్రతాలు, వాహన పూజలు, పుష్కరిణిలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం ఆలయానికి 62లక్షలా 31వేలా717 రూపాయల ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారులు వివరించారు.



జగదీశ్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డిల అవినీతిని బయటకు తీస్తా



- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాష్ట్రవిద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల అవినీతిని బయటకు తీస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.ఆదివారం మండలంలోని దండు మల్కాపురంలో ఆందోల్ మైసమ్మ వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునుగోడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచి ప్రమాణ స్వీకారం చేసుకొని తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేస్తూ దండు మల్కాపురం గ్రామంలో ఆందోల్ మైసమ్మ వద్ద ఆయనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు కాజేసిన దండు మల్కాపురం గ్రామంలో కాందిశీకుల భూములపై ప్రత్యేక విచారణ జరిపిస్తామన్నారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అవినీతి, ఆయన బినామీల ద్వారా ప్రభుత్వ భూములను కబ్జా పెట్టిన ఏ ఒక్కర్ని విడిచి పెట్టేదిలేదని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేకనే ఇక్కడ అభివృద్ధి కుంటుపడిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మునుగోడు నాకు అత్యధిక మెజార్టీ ఇచ్చిన కార్యకర్తలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు.మునుగోడు నియోజకవర్గానికి శాయశక్తులా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండలఅధ్యక్షులు బోయ దేవేందర్,మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బురాజుగౌడ్, మునుకుంట్లరాజుగౌడ్, వార్డు సభ్యులు దేపశ్యాంసుందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ఆదివారం మొదటిసారిగా మండలకేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయనకు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.మండలకేంద్రంలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా 26 వేల మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందులో వలిగొండ మండలం అన్ని మండలాలకంటే అత్యధిక మెజార్టీ ఇవ్వడంతో తాను అత్యధిక మెజారిటీతో గెలిచానని తెలిపారు. మండలంలో బునాదిగాని కాలువను త్వరలో పూర్తి చేయిస్తానన్నారు.ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రిత్వ శాఖలు ఒకటి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండవది కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రులుగా ఉన్నారన్నారు. వీరిద్దరికి రోడ్లు భవనాల శాఖ, నీటిపారుదల శాఖ ఉండడంతో మండలంలో అన్ని సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చానన్నారు .మండలంలో నీటిపారుదల శాఖ రంగంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు.నియోజకవర్గంలో రూ.250 కోట్లతో స్టేడియాన్ని త్వరలో నిర్మించుకోబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ ,జెడ్పీటీసీ వాకిలిపద్మాఅనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగంధర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘనలను ప్రోత్సహించొద్దు

నవతెలంగాణ-భువనగిరి

మానవ హక్కుల ఉల్లంఘనలను ప్రోత్సహించొద్దని ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయవాది దర్శనం నర్సింహ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలో ఆక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రోగ్రాం లీడ్ ఏస్ క్యూ ఇర్ఫాన్ అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.దేశంలో కులాలు, మతాల పేరుతో కూడా మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు.ఇలాంటి చర్యలను ముక్తకంఠంతో సమాజమంత ఖండించాలని కోరారు. మహిళలు ,ఎస్సీ, ఎస్టీలపై రోజు రోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని,వీటిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నప్పటికిని అమలులో వివక్ష ఉంటుందని ఆరోపించారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగం పట్ల, హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ బండారు జయశ్రీ, జిల్లా బాలల పరిరక్షాధికారి పి.సైదులు మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అయినప్పటికీ కొన్నిచోట్ల నుండి 1098కి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే అప్రమత్తం అవుతా మన్నారు. బాలల హక్కుల పట్ల అవగాహన కల్పించేందుకుగాను గ్రామాలు, పాఠశాలలు ,కాలేజీల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా హ్యూమన్ రైట్స్ డిఫండర్ సుర్వంగ శివలింగం సమన్వయం చేయగా సామాజికోద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, రఘుపతి, బొక్క రాంబాయి, సోమనర్సయ్య, మమత, రాములు మాట్లాడారు.ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు చంద్రకళ, మాధవి, ప్రేమలత, స్వప్న కవిత, శ్రావణి వివిధ సంస్థల ప్రతినిధులు కె. శ్రీనివాస్, కందుల మల్లేష్, అంజలి, అనిత, స్వామి, శ్రీకాంత్, పాల్గొన్నారు.





ఉత్సాహంగా రెండవ రోజుకు చేరిన గురుకుల రాష్ట్రస్థాయి క్రీడలు

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-2024కు సంబంధించిన 9వ రాష్ట స్థాయి స్పోర్ట్స్‌మీట్ రాష్ట్రవ్యాప్తంగా 4 వేదికల్లో ఈనెల 9 నుండి 12తేది వరకు జరుపబడుచున్న విషయం అందరికీ తెలిసినదే.ఇందులో భాగంగా ఆదివారం రెండవ రోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాజాపేటలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈరోజు క్రీడలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ క్రీడల కార్యదర్శి డాక్టర్ రామ్‌లక్ష్మణ్ సందర్శించారు.యాదాద్రి ప్రాంతీయ సమన్వయ అధికారిని ఎస్.రజిని, యాదాద్రి జిల్లా సమన్వయ అధికారి శ్రీరామ్ శ్రీనివాస్, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింహాచారి ఏడువిభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్,టెన్నికైట్, క్యారమ్స్, చెస్ క్రీడలను పర్యవేక్షించారు.ఈ క్రీడల ఓవరల్ ఇన్‌చార్జి ఉదయ్‌భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, పర్యవేక్షణలో వివిధ విభాగాలలో క్రీడలను నిర్వహించారు.



మానవహక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

నవతెలంగాణ-భువనగిరి

దేశంలోని మానవహక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేషనల్ హూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్ రాష్ట్ర పీఆర్ఓ సయ్యద్ స్వేద ఇస్రత్ జాహెస్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ , బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ లుసంయుక్తంగా పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక పహడీనగర్‌లోని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యాలయంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మాట్లాడారు.భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూనే,బాధ్యతలను కూడా గుర్తించి మెలగాలని కోరారు.దశాబ్దకాలంగా దేశం, రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనలు అనేకం జరుగాయని తెలిపారు.పౌరహక్కుల నాయకులను ప్రజాసంఘాల నాయకులను నిర్బంధాలకు గురిచేసి, జైలులో పెట్టారని తెలిపారు.మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మానవహక్కుల ఉల్లంఘనలు సభ్య సమాజానికి సిగ్గు చేటని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇస్తియక్ అహ్మద్,ఉస్మాన్‌అలీ, ఆసీమ్, గౌషియాభేగం, షాహేదాభేగం, రఫియాసుల్తానా, మల్లికాభేగం పాల్గొన్నారు.

మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రవీణ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయం,చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్ధం ప్రవీణ్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మారెడ్డి దయాకర్ రెడ్డి, యూత్ నాయకులు బొక్క హరీష్ ,తావాడబోయిన కృష్ణముదిరాజ్, కొంపల్లి మధుసూదన్ రెడ్డి ,సామనబోయిన శ్రీకాంత్‌యాదవ్, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, బోకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నేడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాక

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు శాసన సభ్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం నియోజకవర్గ కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారంభించనున్నట్లు, మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజులు మండల కేంద్రంలో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని జెడ్పీటీసీ,ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, బీసీ, ఎస్సీ,ఎస్టీ, నాయకులు, మైనారిటీ సెల్ విభాగాల నాయకులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆదివారం ఉదయం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలోని 5వ అంతస్తులోని రూమ్ నెంబర్ 11



లోని తన కార్యాలయంలో అధికారికంగా పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నల్గొండ మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిసి పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన అశోక్‌యాదవ్

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నల్లగొండ నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్ శనివారం మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరిచి ప్రజలందరికీ అందేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- ఆర్‌డీఓ వీరబ్రహ్మాచారి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డీఓ వీరబ్రహ్మాచారి అన్నారు.పేదలకు, మహిళకు రెండు పథకాలు ఎంతో ఉపయోగపడే అద్భుత పథకాలన్నారు. ఆదివారం స్థానిక ఏరియాస్పత్రిలో నియోజక వర్గ స్థాయిలో పరిధిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాన్ని జెడ్పీ సీఈఓ సురేష్, ఏరియాస్పత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుగా చేపట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలు పేద ప్రజలకు, మహిళలకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.మహిళా సాధికారతకు దిశగా తొలి అడుగని అన్నారు. ముందుగా ఏరియాస్పత్రిలో ఆరోగ్యశ్రీ వాల్‌పోస్టర్‌ను ప్రారంభించారు. నూతన బస్టాండ్‌లోమహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళ ప్రయాణికులతో బస్సులో పట్టణంలో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో ఈఎం సురేందర్, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైద్య, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి



రాష్ట్రంలో దుర్మార్గపు పాలన పోయి ప్రజలు కోరుకునే ప్రజాప్రభుత్వం వచ్చిందని,ఆరోగ్యతెలంగాణే తమ ప్రభుత్వలక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు బీమా పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఎక్కువ శాతం నిరుపేద ప్రజలు మాత్రమే ప్రభుత్వాస్పత్రికి వస్తారని, వారికి సేవ చేసి వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందన్నారు.విధుల పట్ల అలసత్వం వహించొద్దన్నారు.అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు చాలా చేరువగా ఉండే ప్రభుత్వమన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పథకం కింద ఒక వ్యక్తికి ఒక సంవత్సరానికి రూ.10 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ వేసిన రోడ్డు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన రోడ్లు లేవని రోడ్లన్ని మరమ్మతులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.విద్య, వైద్య రంగాల్లో నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందన్నారు.వాటిని అభివృద్ధి చేయాలన్నారు.యువకులు బాగా చదివి ప్రయోజకులు కావాలన్నారు. నియోజకవర్గంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి తప్ప వాటిలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సరైన వసతులు లేక ఇబ్బందులకు గురయ్యారని అలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని తెలిపారు.తుంగతుర్తి ప్రజలు మెజార్టీతో గెలిపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహాలక్ష్మి పథకం మహిళలకు వరమని పల్లెవెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రతి మహిళ ఉచితంగా సురక్షితంగా తెలంగాణ మొత్తం ప్రయాణం చేయవచ్చని బస్సులను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేందర్,డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రాజయ్య,డీఎంహెచ్ఓ కోటాచలం, డీఐఓ వెంకటరమణ,సూపరింటెండెంట్ నిర్మల్‌కుమార్, మండల వైద్యాధికారి దొంతోజు లింగమూర్తి పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకానికి స్పందించిన మహిళలోకం

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి భలే స్పందన వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పడగానే మొదటి ఫైలు మహాలక్ష్మి పథకం పైన సంతకం చేస్తానని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయగానే తొలి సంతకం మహాలక్ష్మి పథకం ఫైలు మీద సంతకం చేశారు.ఈ పథకంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది మహిళలకు ప్రయోజనం చేకూరింది, గతంలో దూర ప్రయాణం వెళ్లాలంటే బస్సు టికెట్ తో ప్రయాణం చేయవలసి వచ్చేది కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ మూలంగా మహిళలు ఎక్కడికి వెళ్లినా ఎంత దూరమైన టికెట్ లేని ప్రయాణం చేయవచ్చని ఫ్రీ సౌకర్యం కల్పించడంతో మహిళలకు స్పందన వచ్చింది. తొర్రూర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్‌బస్సులో పూర్తిగా మహిళలే ఉండడంతో మహిళల ముఖాల్లో ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయి.ఈ సందర్భంగా పలువురు మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో



తాము ఈరోజు బస్సుల్లో నిర్భయంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

సీఆర్పీ కోశాధికారిగా మహేందర్, కార్యదర్శిగా సైదయ్యలు నియామకం

నవతెలంగాణ-సూర్యాపేట

సమగ్రశిక్ష క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కంచర్ల మహేందర్, రాష్ట్ర కార్యదర్శిగా మామిడి సైదయ్య లు నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో సీఆర్పీల సంఘం రాష్ట్ర నూతన కమిటీని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దుండిగల్ యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సీఆర్పీల సంఘం కోశాధికారిగా,రాష్ట్ర కార్యదర్శిగా తమను నియమించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. 15ఏండ్లుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.





జననేతకు అపూర్వ స్వాగతం పలికిన వలిగొండ ప్రజానీకం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాంగ్రెస్ నుండి అఖండ విజయం సాధించి శాసనసభ్యునిగా ఎన్నికైన తరువాత మొదటిసారి తన స్వగ్రామమైన వలిగొండకి విచ్చేసిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మొదటగా బస్టాండ్ దగ్గరలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని విజయోత్సవ ర్యాలీలో పాల్గొనగా దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ ప్రజలు, అభిమానులు తమ నేతపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ కూడలి వద్ద గ్రామ ప్రజలు భారీ గజమాలతో ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మహిళా విభాగం సభ్యులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని వట్టిఖమ్మం పహాడ్ గ్రామంలో రెండు నెలల క్రితం మరణించిన ఉప్పుల లలిత కుటుంబానికి ఆదివారం కాంగ్రెస్ నాయకులు వీరబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ కుల సంఘం, పెద్దల సహకారంతో రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగోళ్ల వెంకన్న,ఎర్రబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

నవతెలంగాణ-చివ్వెంల

ఉండ్రుగొండ గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయములోఆదివారం శ్రీ స్వామి వారికి కార్తీకమాస స్వాతినక్షత్ర సందర్భంగా భూలక్ష్మి,శ్రీదేవిలతో అత్యంత వైభవంగా శ్రీమాన్ ఆరుట్ల రవికుమారాచార్యులు ,ఆలయపూజారులు కృష్ణమాచార్యులు,బ్రహ్మశ్రీ మనోహరశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 25మంది దంపతులు పాల్గొన్నారు.



రూ.42 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి ఉడుత కరుణాకర్ అకాల మరణం చెందగా పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి స్నేహితుని (మృతుని) కుటుంబానికి రూ.42,500 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి స్నేహితులు రాసాల మహేష్‌యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పాముకాటుతో రైతు మృతి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వంకమామిడి గ్రామానికి చెందిన ఊదరి లింగస్వామికి(45). ఐదెకరాల సొంతపొలంతో పాటు పదెకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశాడు. ఆదివారం సాయంత్రం వ్యవసాయ భావి వద్దకు వెళ్లి పొలాల గట్ల చూసుకుంటూ నడుస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో గమనించిన లింగ స్వామి కుటుంబ సభ్యులకు తెలిపాడు. భార్య అనిత వెంటనే గ్రామస్తులకు తెలపడంతో గ్రామస్తులు బావి వద్దకు చేరుకొని లింగస్వామిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుని కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.



చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి లింగస్వామి(46) వృత్తి డ్రైవర్‌గాపని చేస్తూ కుటుంబాన్ని నడుపుకుంటున్నాడు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతూ తేది:7.12.2023 రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.ఆదివారం ఉదయం 8:30 గంటల సమయంలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ చనిపోయాడు.సబ్‌ఇన్‌స్పెక్టర్ కె.యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి దృష్టి సారించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డికి, భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి, ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాల , సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఆయా నియోజకవర్గాలలో శాసన సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు ,శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి దృష్టి సారించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.నేటి నుండే ప్రజాసేవలో కార్యముకులై ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కోరారు.



లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని పారుపల్లి గ్రామంలో ఇటీవల తాళ్లపల్లి పెద్దనర్సయ్య మృతి చెందారు.వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భూపతియాదగిరి, దామోదర్‌రెడ్డి, మోటే బాలమల్లేశం, కాలె నర్సింహులు, గౌరవ బక్కయ్య, మోతుపల్లి కల్యాణ్,జూకంటి శ్రీను, సిద్ధులు,తిరుపతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలు, మధుర స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, జానకిరాములు, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, యాదగిరి, నిర్మల, శోభారాణి, అరుణకుమారి, ఝాన్సీ, బాలనర్సింహ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





ఐలయ్య గెలుపు పట్ల మొక్కు తీర్చుకున్న మండల యువజన నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఐలయ్య గెలుపుకై ఆదివారం తుర్కపల్లి మండలంలోని పలుగుల మైసమ్మ దేవాలయంలో మొక్కు తీర్చుకున్నారు.గత శాసనసభ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలకు నాయకులకు, గ్రామప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశెట్టి చంద్రశేఖర్, శ్రావణ్‌రెడ్డి, బొబ్బల నర్సిరెడ్డి, కస్తుల నాగరాజ్,ముదుగులకుమార్, యువజన నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం అసోనిగూడెం పరిధిలో ఎడ్ల ఫకీర్(42) వృత్తి వ్యవసాయం ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి కిటికీ ఉరి వేసుకొని చనిపోయాడు.భార్య కూలి పనికి పోయి సాయంత్రం ఇంటికి వచ్చి తలుపు తీసి చూసేసరికి ఇంటి కిటికి వేలాడుతూ ఉన్నాడని చావుకు కారణాలు ఏంటో తెలియరలేదని సబ్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తెలిపారు.



ఎమ్మెల్యే వేములకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన వేముల వీరేశం ఆదివారం మొట్టమొదటిసారిగా మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న అభిమాని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మహిళలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చినవెంకటొరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, జెల్లా వెంకటేశ్, రామిణి రమేశ్,ఎండి జమీరుద్దీన్, కోట సుధాకర్, రచ్చ లక్ష్మణ్, ఎండి.నాసర్, సాల్వేరు లింగం, ప్రవీణ్, మోటే రమేశ్, మహబూబ్ అలీ, పల్లపు రవి, తెల్ల శేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను



కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గంలో 50 వేల మెజారిటీ ఓట్లతో విజయాన్ని సాధించిన, బీర్ల ఐలయ్యకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి పదవి ఇచ్చి బడుగు,బలహీన వర్గాల ఆశ్రిత గౌరవించాలని కాంగ్రెస్ నాయకులు బానూరి శేషగిరిరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఎస్టీసి రాష్ట్ర మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి పదవి ఇవ్వడం ద్వారా వెనుకబడిన యాదాద్రి భువనగిరి జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలి



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,టీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించడంతో మహిళ ప్రయాణికుల ఫ్లోటింగ్ పెరిగే అవకాశం ఉందని, గమ్యస్థానాలను క్షేమంగా చేర్చాలని ఆర్టీసీ అధికారులు డ్రైవర్ కండక్టర్లను కోరుతున్నారు. డిసెంబర్ 9 నుంచి టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మధ్యాహ్నం తర్వాత నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని ప్రభుత్వం నిర్ణయించడంతో వరంగల్, హైదరాబాద్ రూట్‌లో ఆలేరు మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సులలో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగింది. మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ లో అధిక సంఖ్యలో ప్రయాణించేందుకు బస్సుల కొరకు వేచి ఉంటున్నారు.వివిధ ప్రాంతాలకు పుణ్యక్షేత్రాలకు మహిళలు, ఆడపిల్లలు, ట్రాన్స్‌జెండర్ల సంఖ్య పెరిగింది.ఆలేరు నుండి పాలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని మహిళ ప్రయాణికులు, విద్యార్థినులు కోరుతున్నారు.తెలంగాణలో తిరిగే పల్లె వెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మొదటి వారం రోజులపాటు మహిళలకు బస్ కండక్టర్లు , ఐడెంటి కార్డులు చూపించాలని ఒత్తిడి చేయవద్దని, ఎలాంటి నిబంధనలు వర్తించవని ఆర్టీసీ ఉన్నతస్థాయి అధికారులు సూచిస్తున్నారు. కండక్టర్లు, సిబ్బంది సమన్వయం పాటించాలన్నారు. ఎంతమంది మహిళలు బస్సు ఎక్కిన విషయాన్ని చాట్ లో నమోదు చేసుకోవాలని, టీ. అండ్ డౌన్‌లో ఎంత మంది మహిళలు ప్రయాణిస్తున్నారన్న వివరాలు నోట్ చేసుకోవాలన్నారు.ఆర్టీసీ బస్సులలో ఉన్న మహిళల సీట్ల మేరకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని అధికారులు తెలియజేస్తున్నారు.వారం రోజులపాటు ఆధార్ కార్డ్ ఏమి అడగవద్దని అన్‌లిమిటెడ్‌గా మహిళలను తీసుకెళ్లాలని సూచిస్తున్నారు.విద్యార్థులకు ఉచితం ఉండదని ప్రభుత్వమే చెల్లిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. కార్తీక మాస ముగింపు, ధనుర్మాసం, 2024 నూతన సంవత్సరంలో పండుగలు ఉన్నందున మహిళలు వివిధ దేవాలయాలకు పర్యటన నిమిత్తం వెళ్లి వచ్చే అవకాశం ఉంటుందని, అదనపు ట్రిప్పులు నడపాల్సి వస్తుందేమోనని అధికారులు చెబుతున్నారు. ఆటోలలో వెళ్లే ప్రభుత్వ ప్రయివేట్ ఉద్యోగులు సైతం బస్సులలో ప్రయాణిస్తారని డ్రైవర్లు కండక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. ప్రమాదాల నివారణకు గురించి తెలియజేస్తూ, ప్రయాణికులతో రద్దీగా ఉండే నేపథ్యంలో బస్సుడోర్,డ్రైవర్ క్యాబిన్ వద్ద ఎవర్నీ నిలబడనీయకుండా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొంటున్నారు. బస్సు మీద ప్రయాణికులు కూర్చున్న కారణంగానే గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొండగట్టులో ఆర్టీసీ బస్సు ప్రమాదం జరిగిందని గుర్తు చేస్తున్నారు.శుక్రవారం నుండి ఉచిత ప్రయాణం సందర్భంగా మహిళలు, ఉద్యోగులు గంటల తరబడి వేచి ఉన్నా ఆర్టీసీ బస్సులో ప్రయాణించేందుకు వేచి చూస్తారని అధికారులు తెలియజేస్తున్నారు



ప్రయాణికులను క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేరవేయాల్సి ఉంటుందని, ప్రయాణికులు దిగి ఎక్కే సమయంలో, వెనక నుండి దిగే వరకు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని డ్రైవింగ్ చేసేటప్పుడు అద్దాలలో పరిశీలించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

కోమటిరెడ్డి,కుంభంలకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



హైదరాబాద్‌లోని సచివాలయంలో నూతనంగా రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ శాలువా, పుష్పగుచ్ఛాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చింది కాబట్టి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రోడ్లు, భవనాలు తెలంగాణ రాష్ట్రంలో మెరుగుపరిచి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తామని తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో ఆదివారం, ఇటీవల చనిపోయిన దొంతి చంద్రమ్మ ఎమ్మె బీరయ్య, బర్ల లక్ష్మీ కుటుంబాలను వార్డు సభ్యులు కళ్లెం విజయ, జహంగీర్‌గౌడ్ పరామర్శించి, ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ యాకూబ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాండవుల ప్రకాశ్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగంగౌడ్, కిసాన్ పాలసంఘం మాజీ చైర్మన్ గొట్టిపర్తి మల్లేశంగౌడ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావుగౌడ్, వార్డు మెంబర్లు ఉస్మాన్, సుంచు వినోద్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు గొట్టిపర్తి చిన్న బాలరాజుగౌడ్, ఎండీ ఖురాన్, ఉప్పునూతల శేఖర్, హరి, యాకూబ్, సుంచు సంజీవ, తాండారి నర్సింహా, సింగం ఎల్లయ్య, వల్లాల శ్రీశైలం, సుడుగు బాల్‌రెడ్డి, ఎమ్మె రమేష్, గజం యాదగిరి, దొంతి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి



స్థానిక స్థానిక దీవెన్ హై స్కూల్ క్రీడా ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆదేశాలు మేరకు తైక్వాండో అసోసియేషన్ శిక్షణ శిబిరాన్ని తైక్వాండో అసోసియేషన్ యాదాద్రి జిల్లా ఇన్‌ఛార్జి కొండెడ్డి శ్రీకాంత్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా దీవెన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ టి.శేషగిరిరావు, డైరెక్టర్ టి.రంగారావు శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు.తైక్వాండో క్రీడ విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కోట ద్వారా పై చదువులకు,ప్రభుత్వ ఉద్యోగాలకు స్పోర్ట్స్ కోట ద్వారా రిజర్వేషన్ లభిస్తుందన్నారు.శరీర దృఢత్వానికి మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు.శిక్షకుడు ఓరుగంటి రవి కుమార్ మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు.వివరాలకు 9010736576ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు నరేందర్,సురేష్,నాగార్జున, శివాని పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి ఆదివారం చౌటుప్పల్ పట్టణపరిధిలోని లక్కారంలోని కాంగ్రెస్‌క్యాంపు ఆఫీసుకు వచ్చారు. దీంతో రాజగోపాల్‌రెడ్డికి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుతోపాటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్భుతమైన మెజార్టీతో గెలిపించిన మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో, మునుగోడులో ప్రజలు పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారన్నారు.రానున్న రోజుల్లో చౌటుప్పల్ వరకు మెట్రోరైలు పనులు చేపడ్తామన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకువచ్చి అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. భవితతాలకు ఇబ్బంది కలుగకుండా మండలంలో పొల్యూషన్ వెదజల్లుతున్న కంపెనీలపై చర్యలు తీసుకునే విధంగా అధికారులకు ఆదేశాలు జారీచేస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా పెట్టిన ఏ ఒక్కర్ని వదిలిపెట్టబోమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాంగ్రెస్ మున్సిపల్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేశ్‌గౌడ్, చిక్క నర్సింహ, చింతల సాయిలు, వడ్డేగాని నర్సింహాగౌడ్, అంతటి రాజుగౌడ్ పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాటు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పూలబొకే అందజేసి హార్దికశుభాకాంక్షలు తెలియజేశారు.బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పార్టీ చెప్పినట్టుగానే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని, ఆరు గ్యారెంటీ పథకాలు అమలుచేస్తుందని కొనియాడారు.



అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని సుంకిశాలలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 26వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణం భక్తుల కన్నుల పండుగగా వేద పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు భారీ ఊరేగింపుగా మేళతాళాలతో ఉత్సవ విగ్రహాలను కల్యాణవేదికకు తరలించారు పాటు ఎదురుకోళ్ళ ఘట్టాన్ని నయనానంద కరంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణానికి పారిశ్రామిక వేత్త పైళ్ల సంజీవరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణంలో జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్ , జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, నర్సింహ, చెరుకు శివయ్య, తుమ్మలయుగంధర్‌రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పాశం సత్తిరెడ్డి, పైళ్ల ఉపేందర్‌రెడ్డి, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో ఇటీవల తాళ్లపల్లి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా జై భీమ్ యువగళం యూత్ ఆధ్వర్యంలో కూడా రూ.2500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెత్తుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మెత్కుపల్లి నవీన్‌కుమార్, భూపతి మహేష్, తాళ్లపల్లి రవీందర్, భూపతి బాలకిషన్, భూపతి వెంకటేష్, తాళ్లపల్లి శ్రీకాంత్, తాళ్లపల్లి శివాజీ,తాటికాయల సిద్దులు, మెత్కుపల్లి భానుచందర్, భూపతి శ్రీకాంత్, భరత్‌కుమార్, తాటికాయల సిద్దులు, తాళ్లపల్లి సిద్దులు,తదితరులు పాల్గొన్నారు..



అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం కోటి ఒత్తులు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ సభ్యుల ఆధ్వర్యంలో మహిళా భక్తులు కార్తీక మాసం సందర్భంగా కోటి ఒత్తులు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొమ్మిర్ల సంధ్య, వీసం నిర్మల, సింగిరెడ్డి రజిత, కృష్ణవేణి, సువర్ణలక్ష్మీ, కీర్తన, శారద, సౌమ్య, రూప్సీరాణి, ఆండాలు, రస్మి, నిర్మల, లక్ష్మీ శివమణి పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందించిన పల్లె ప్రవీణ్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన గొర్ల బాలయ్య, బోయిని నారాయణలు ఇటీవల అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. వారి కుటుంబాలకు రూ. 5000,50కిలోల బియ్యాన్ని ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్‌గౌడ్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అకాలంగా మరణించిన పేద కుటుంబాలకు అండగా ఉంటూ తనవంతు సహాయం చేస్తానని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్రం సిద్దిరాములు, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, కటకం పెద్ద వెంకటేశం, కొండరాజు, కటకం స్వామి, చిన్న వెంకటేశం, గొరెంకల శంకరయ్య, బత్తిని సిద్దిరాములు, బత్తిని కనకరాజు, శ్రీశైలం, నీల మహేష్, సాయి, తుంగ అక్షయ్, భాను ఉపేందర్, కిరణ్ వెంకటేష్ పాల్గొన్నారు.

కార్తీక మాసంలో దీపారాధన, వనభోజనాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో వంగపల్లి మోటకొండూర్ రోడ్డులో శ్రీలక్ష్మి నివాస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్, శ్రీ లక్ష్మీ మెడోస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చల్ల ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఆదివారం, కార్తీక మాసంలో దీపారాధన, వనభోజనాలు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్టమర్స్ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.మేనేజింగ్ డైరెక్టర్ సల్లఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ యాదగిరి గుట్టకు అతి సమీపంలో అన్ని సదుపాయాలతో అద్భుత మైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో విల్లాలు కూడా కట్టి ఆలోచనలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రావుల లక్ష్మన్, చల్లా కిరణ్‌కుమార్‌రెడ్డి, పొన్నాల సుధాకర్ రెడ్డి, పవన్, శశికాంత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణవ్రతం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్థానిక పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం రోజున సామూహిక సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కస్తూరంతుల నాగరాజు శర్మ గారు సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను ఐదు కథలను సవివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ దంపతులు కాలేరు లక్ష్మణ్ అర్చన, పాదరాజు రాజేశ్వరి, పోతుగంటి వెంకటేశ్వర్లు భవాని, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా గౌడసంఘం



నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోడ వెంకటేశం(49) ఇటీవల అకాల మరణం పొందారు. ఆ కుటుంబానికి చండూరు గౌడ సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు భీమనపల్లి శేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో రూ.30 వేలతో పాటూ బియ్యం అందజేశారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు బొమ్మగానికృష్ణయ్య, బోడ వెంకటేశం, బోడ బిక్షమయ్య, మొగుదాల చిన్న దశరథ, అనంతుల అశోక్, పందుల సత్యం, పందుల వెంకన్న, పాలకూరి శీను, చనగాని కిరణ్, బొమ్మగాని కిరణ్, చనగాని శేఖర్ మారగోని ఆంజనేయులు, బోడ శ్రీధర్, బొల్లపెల్లి శీను, బోడ లింగస్వామి, బోడ మోహన్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఇటీవల వివాహం అయిన నూతన వధూవరులను ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీర్వదించారు. మండల పరిధిలోని మాంద్ర గ్రామానికి చెందిన తరాల యెగానందం వివాహ రిసెప్షన్‌కి ఆదివారం నిర్వహించారు. వధూవరుల కుటుంబీకుల ఆహ్వానంమేరకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, తరాల శ్రీశైలం పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం.. బలగం

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-చింతపల్లి



కార్యకర్తలే తన బలం బలగం అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆదివారం తన నియోజకవర్గమైన దేవరకొండకు వెళుతూ మాల్‌లో ఎంపీపీ కొండూరు భవాని పవన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా కురుమేడు గేటు మీద గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాలైన గొల్లపల్లి, ప్రశాంత పురి తండాలు, సాయి రెడ్డిగూడెం, నరసింహపురం, కిష్టరాంపల్లి, కురుమేడు తదితర గ్రామాల నుండి భారీ ఎత్తున కార్యకర్తలు కురుమేడు గేటు దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకుని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ ఎత్తున మెజార్టీ ఇచ్చిన చింతపల్లి మండల కార్యకర్తలకు, నాయకులకుధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, ప్రతి ఒక్క కార్యకర్త నా కుటుంబంలోని వ్యక్తి అని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, 10 సంవత్సరాల నియంత పరిపాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బానిస సంఖ్యల నుండి బందీలైన విముక్తి పోరాటానికై సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా చూసుకుంటానని, ఏ చిన్న సమస్య అయినా అసెంబ్లీలో ఆ సమస్యపై మాట్లాడుతానని కార్యకర్తలకు అభయమిచ్చాడు. తన గెలుపునకు సహకరించిన కార్యకర్తలు వృద్ధులు వితంతులు వికలాంగులకు ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట ఎంపీపీ భవాని పవన్, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి జాతావత్ హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు ఖలీల్, రామిడి నాగేష్, సర్పంచి బొల్లగొని జంగయ్య, కేశగోని రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాజీ సర్పంచ్ బజారు, గౌని జంగయ్య గౌడ్, బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం శేఖర్, అనంతుల రామకృష్ణ, బుర్రి వెంకటయ్య గౌడ్, ఈరటి బ్రహ్మయ్య, మైనార్టీ నాయకులు గౌస్ పాషా, చిక్కొండ సాయిరాం, దండేట్ కార్ నరేష్, యాచారం కాటం గౌడ్, యాదయ్య గౌడ్, గండేటి నాగరాజు, వార్డ్ సభ్యులు పోలగోని అయోధ్య, కొండ్రెడ్డి రాములు తదితరులు ఉన్నారు.

లింగారెడ్డికి నివాళులర్పించిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అనారోగ్యంతో మరణించిన నల్గొండ పట్టణం సాయి నగర్ కు చెందిన సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కోయ లింగారెడ్డి పార్థివ దేహం పై అరుణపతాకాన్ని కప్పి పూలమాలలు వేసి సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, అనంతుల శంకరయ్య, దండెంపల్లి సత్తయ్య, నర్సిరెడ్డి, మారగోని నగేష్, చింతల శోభన్, వారి కుమారుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డిని సన్మానించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగా ఆదివారం హైదరాబాదులోని సెక్రటేరియట్ లో బాధ్యతలు స్వీకరించిన నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతులు కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

చికెన్, మటన్‌కు వేసిన ఓట్లను పట్టించుకోవద్దు



- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్


నవతెలంగాణ-మిర్యాలగూడ

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు చికెన్ మటన్ కు మద్య జరిగిందని వాటికి పడ్డ ఓట్లను పట్టించుకోవద్దని సీపీఎం జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశులు మండల కార్యదర్శి రవి నాయక్ అన్నారు. ఆదివారం మండలం లోని జప్తి వీరప్పగూడెం గ్రామంలో ఆ పార్టీ శాఖ సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలు తీర్పు ను గౌరవించి,ప్రజల ఆలోచన విధానాలకు అనుగుణంగా పార్టీ నీ నిర్మాణం చేసి పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు రాజకీయ విద్యను అందించి ప్రజల మధ్య ఉండి ప్రజల కోసం పనిచెయ్యాలని వారు సభ్యులకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ లు ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పట్ల నిర్వహించే పోరాటం తో పాటు ప్రజాస్వామ్యం లో వచ్చే ఎన్నికలు కూడా ముఖ్యం అని చెప్పారు. కానీ ఎన్నికలు మొత్తం డబ్బు చుట్టూ తిరిగి ఎవరు ఎక్కువ డబ్బు పెడితే వాటి చుట్టూ ఎన్నికలు తిరుగుతున్నాయని అటువంటి ఎన్నికలలో వచ్చే ఓట్ల గురించి పట్టించుకోకుండా ముందుకు సాగి ఎర్రజెండా మరింత ఎరుపెక్కే విదంగా త్యాగలతో కూడిన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్టం లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల హమీలను అమలు చెయ్యాలని దాని కోసం కాలయాపన చెయ్యవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఉన్న వెంకటేశ్వర్లు, పెలపోలు వెంకటేశ్వర్లు, మోరసబు, నగేష్, అంజయ్య, నాగరాజు, చిరంజీవి, మధుశ్రీను, వెంకయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

- అమెరికా బౌద్ధ పరిశోధకులు భాస్కర్, శ్రీనగేష్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



బుద్ధవనంలో శిల్పాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని అమెరికా దేశంలో ఉంటున్న బౌద్ధ పరిశోధకులు భాస్కర్, తలాటం శ్రీనగేష్ లు తెలిపారు. పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బుద్ధవనం గురించి తెలుసుకున్న వీరిరువురు ఆదివారం నాడు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్ధవనం- బౌద్ధ వారసత్వ థీమ్ పార్కులోని బుద్ధ చరిత్రవనం, జాతకవనం, స్థూప వనం, శ్రీలంక బుద్ధని శిల్పం, మహాస్తూపంలోని ఆచార్య నాగార్జున శిల్పం, బుద్ధుని ధాతుపెటికలను, మహాస్థూపం చుట్టూ అలంకరించిన బౌద్ధ శిల్పాల గురించి వారికి వివరించారు. నాగార్జునకొండ పర్యాటకులకు, బుద్ధవనం ప్రత్యేక ఆకర్షణ అని, దేశా, విదేశా బౌద్ధ పర్యాటకులను అధిక సంఖ్యలో రప్పించే పర్యాటక స్థావరమని, మహాయాన బౌద్ధ పరిశోధకుడు భాస్కర్, జెన్ బౌద్ధ పరిశోధకుడు శ్రీనగేష్ చెప్పారు. దేశంలోనే విలక్షణంగా తీర్చిదిద్దన బుద్ధవనం, రాగల రోజుల్లో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రం అవుతుందని వారన్నారు. అనంతరం వారికి విజయ విహార్ లోని నడిచే బుద్ధుని శిల్పం, మినీ బుద్ధవనం లోని శిల్పాల గురించి శివనాగిరెడ్డి వివరించారు. బుద్ధవనంలో మహాస్తుపం కప్పు పై ఆకాశాన్ని సృష్టించిన ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను వారు అభినందించారు.

స్వశక్తితో ఎదగడం అభినందనీయం



- బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మూసి రోడ్డులో బోళ్ల యశ్వంత్ నూతనంగా ఏర్పాటు చేసిన బిర్యాని సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందన్నారు. యువతకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకన్న, గాజుల సుకన్య, పన్నాల రాఘవరెడ్డి, చోగోని శ్రీను, కొండ వెంకన్న, కొండ శంకర్, గుండ్లపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కోమటిరెడ్డిని కలిసిన టీఎన్జీఓ నాయకులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ళ మురళి, అసోసియేట్ అధ్యక్షులు కే. దయాకర్ రావు, జిల్లా కోశాధికారి మేడి జయరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జె. శేఖర్ రెడ్డి, డిఐ రాజు, జిల్లా సహాయ కార్యదర్శి వి భాస్కర్, పట్టణ అధ్యక్షులు ఆకునూరి లక్ష్మయ్య, నాయకులు పి. వెంకట్ రెడ్డి, కత్తుల మనోజ్, ప్రదీప్, ధీరావత్ సైదులు నాయక్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై కేసులనూ ఎత్తివేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై నమోదైన కేసులను తక్షణమే ఎత్తివేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన విద్యార్థి ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షనీయం అన్నారు. అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా అనేక నిర్బంధాలను అధిగమిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు, బందులు చేస్తూ జాతీ లక్ష్యం కోసం జైలు పాలై ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై ఉన్న కేసులను కూడా ఎత్తివేయాలని కోరారు.



చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే చేయాలని కోరుతూ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఈ పార్లమెంటు సమావేశాలలోనే చేసి ఎస్సై లకు రిజర్వేసన్ కల్పించాలని పేర్కొన్నారు. ప్రధాని హైద్రాబాదుకు వచ్చి దళితుల ఓట్లు దండుకొని ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ నెల 18,19 తేదీలలో పార్లమెంటును ముట్టడించనున్నట్లు తెలిపారు. ఛలో పార్లమెంటు పిలుపుతో యావత్తు తెలంగాణ దళితులూ పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేసి దళితుల ఆత్మగౌరవాని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమములో నల్గొండ ప్రజాసంఘాల జిల్లా చైర్మన్ పెరిక కరణ్ జయరాజ్, కత్తుల జగన్,పెరిక రాజు ఎరుపుల శ్రవణ్, కొండేటి మహేష్, చెడుబుద్ధి రమేష్, రాంబాబు, పడేదాల నవీన్, వడ్డెబోయిన సైదులు, సింగం శ్రీకాంత్,వీరాస్వామి, మహెష్, శ్రీను, షెఫీ, జానీ, జహంగీర్, ప్రభాస్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చండూరు



చండూరు పద్మశాలి కులస్తులు ఇటీవల మృతి చెందిన తిరందాసు రామచంద్రం, జోగు సరోజన నిరుపేద కుటుంబాలకు చండూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో క్వింటాల్ 50 కేజీల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం ఉపాధ్యక్షులు పున్న ధర్మేంద్ర, కార్యదర్శి గంజి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, రావిరాల శ్రీను, కోమటి ఓంకారం,చిట్టోలు వెంకటేశం,రావిరాల ఓంకారం, చెరిపెల్లి రమేష్,రాపోలు సత్తయ్య,చెరిపెల్లి అంజయ్య,గంజి వెంకటేశం, ఏలే సూరయ్యతదితరులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అభినందనల వెల్లువ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి గా నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం సచివాలయంలోని తన చాంబర్ నందుపదవీ భాద్యతలు స్వీకరించారు. మంత్రిగ్గా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సచివాలయంలోని తన చాంబర్ నందు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, జే రిపోతుల భరత్‌లు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-కేతేపల్లి

కాంగ్రెస్‌తోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కేతపల్లిలో నకిరేకల్ శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం భారీ విజయం సాధించిన సందర్భంగా యాదవ సోదరులు తమ ఆరాధ్య దైవమైన చౌడమ్మగుడి దగ్గర వారి మొక్కును చెల్లించుకున్నారు. సందర్భంగా వెంకట నరసయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ కి బహుమతిగా అసెంబ్లీ ఎన్నికల్లో వేముల వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జట్టంగి ముత్తమ్మ కేతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బయ్య ముత్తయ్య యాదవ సోదరులు పాల్గొన్నారు.

బయ్యాభిక్షం సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేతేపల్లి



కేతేపల్లి మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి బయ్య బిక్షం యాదవ్ సేవలు ఎప్పటికీ మరువలేనివని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మాజీ సర్పంచి బయ్య బిక్షం వయస్సు 60 అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. అతని మృతదేహంపై ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమయాత్రలో పాల్గొని పాడెను మోసాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎడ్ల పార్వతమ్మ ఎంపీటీసీ సభ్యురాలు ఎడ్ల సంధ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ గుత్తా మాధవరెడ్డి మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, ఎడ్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

కొలువు దీరిన వెంకన్న..

- రోడ్లు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి
- రాష్ట్రంలో రహదారులన్నీ నెలరోజుల్లో పూర్తి చేస్తామని హామీ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని 5వ అంతస్తులో ఉన్న రోడ్లు భవనాల మంత్రిత్వ కార్యాలయంలో వేద పండితుల సమక్షంలో పూజా కార్యక్రమాల అనంతరం సరిగ్గా 9.45 నిముషాలకు పదవి బాధ్యతలను స్వీకరించారు. తెలంగాణ సాధన కోసం 2011లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. దాదాపు పుష్కర కాలం తర్వాత ఆయన మళ్ళీ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం మొత్తం తొమ్మిది నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై మంత్రి సంతకాలు చేశారు. రాష్ట్రంలోని రహదారులన్ని నెల రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, కుందూరు జయవీర్, బాలూ నాయక్, కంభం అనీల్ కుమార్ రెడ్డి, రోడ్లుభవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర, సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ అశోక్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి శుభాకాంక్షలు అందచేశారు.

తొలి సంతకం చేసిన ఫైళ్లు..

మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాలోని నల్గొండ నుండి ముషంపల్లి మీదుగా ధర్మాపురం వరకు రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా మార్చేందుకు రూ. 100 కోట్లు కేటాయిస్తూ తొలి సంతకం చేశారు. రాష్ట్రంలోని 14 రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్-గ్రేడ్ చేయనున్నారు. వీటిలో మల్లెపల్లి నల్గొండ రహదారి, రీజినల్ రింగ్ రోడ్ సౌత్ వైపు ఉన్న చౌటుప్పల్ ఆమనగల్, షాద్నగర్ రంగారెడ్డి రహదారి తదితర రోడ్లు ఉన్నాయి. అదేవిధంగా హైదరాబాద్ - విజయ వాడ నేషనల్ హై- వే ను ఆరులైన్ల రోడ్డుగా మార్చడం. నకిరేకల్-నాగార్జునసాగర్ మార్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడం. నల్లగొండ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న పనులకు సంబంధించిన ఫైళ్లపైననే కాకుండా మరికొన్ని పనులకు సంబంధించిన ఫైళ్లపై సంతకం చేశారు.

మంత్రిగా విడిచి .. మంత్రిగానే అడుగు పెట్టారు..

కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ సాధన కోసం 2011 అక్టోబర్ 1 న తన పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి 10 డిసెంబర్ 2023 వరకు ఆయన సెక్రటేరియట్ గడప తొక్కలేదు. నీళ్ల,నిధులు, నియామకాలు కావాలంటూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తున్న రోజులవి. తెలంగాణ సాధించుకున్నాకే మళ్ళీసెక్రటేరియట్ లో అడుగు పెడుతాను అంటూ కోమటిరెడ్డి శపథం పూనారు.తన రాజీనామా పత్రాన్ని నేరుగా గవర్నర్ కే పంపారు. అప్పట్లో కోమటిరెడ్డి తో పాటు మొత్తం నలుగురు మంత్రుల పదవీ త్యాగంతో తెలంగాణ ఉద్యమానికి పెద్ద ఊపు వచ్చింది. కోమటిరెడ్డి రాజీనామాతో ఆగలేదు.ఆమరణ నిరాహార దీక్ష చేసి కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. దీంతో డిసెంబర్ 9 న కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం సహకరించలేదు.వై ఎస్ ఆర్ హయాంలో కోమటిరెడ్డి చొరవతో మంజూరైన ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పూర్తి చేయమని కోరెందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగినా ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సెక్రటేరియట్ లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇన్నాళ్లకు ఆయన శపథం నెరవేర్చుకున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది. నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా 54332 ఓట్ల మెజార్టీతో కోమటిరెడ్డి ఘన విజయం సాధించి ఎన్టీఆర్ చరిత్రను తిరగ రాశారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా ప్రమాణం చేశారు.

మంత్రికి సమస్యల స్వాగతం..

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నల్లగొండ జిల్లాలో గత 2014 నుండి మరమ్మత్తులకు నోచుకోని రహదారులతోపాటు శంకుస్థాపన పూర్తిచేసుకుని పెండింగ్‌లో ఉన్న రహదారిలో ఉన్నాయి. అసంపూర్తి పనుల కారణంగా అనేక మంది ప్రజలు ప్రాణాలను కూడా కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రజల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారు. రహదారులు, రోడ్లకు మరమ్మతులు చేయాలని, కొత్త రోడ్లు వేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేకమార్లు పాదయాత్రలు చేయడంతో పాటు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అంతేకాకుండా అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రాన్ని కూడా అందజేశారు. అయినా కూడా ఎటువంటి పనులు పూర్తి కాకుండా అసంపూర్తిగానే మిగిలిపోయాయి. అయితే నూతనంగా రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి గానే కాకుండా జిల్లా మంత్రిగా కూడా వాటన్నింటిని కూడా పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయన పైనే ఉన్నదని పనులన్నీ త్వరగా పూర్తి చేస్తారని ఆశిస్తున్నామని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రజల కోరిక ఏ మేరకు నెరవేరుతుందో వేచి చూడాలి మరి.

అభివృద్ధికి నోచుకోని పనులు..

- -నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డు.. నల్లగొండ నుండి కనగల్ వరకు.
- -మర్రిగూడ బైపాస్ నుండి పామనగుండ్ల నేషనల్ హైవే వరకు
- -చంద్రగిరి విలాస్ నుండి పిట్టంపల్లి, ఇస్మాయిల్ పల్లి నేషనల్ హైవే వరకు
- -శేషమ్మ గూడెం ఎస్సీ కాలనీ నుండి నల్గొండ పట్టణ వరకులింకు రోడ్లు...
- -మామిడాల, యాపాల గూడెం, సర్వారం, తిప్పర్తి మండలం వరకు.
- -పాములపాడు వయా ఆగా మోత్కూర్ ఇందుగుల, మాడుగులపల్లి మండల కేంద్రం.
- -వెలుగు పల్లి, రాసులుపురం, అనిశెట్టి దుప్పలపల్లి అద్దంకి రోడ్డు వరకు

ఇవే కాకుండా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మరికొన్ని రహదారులు, అంతర్గత రోడ్లు చాలా మరమ్మతులకు గురై ఉన్నాయి.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ పార్టీ తోటే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ప్రమాణస్వీకారం తర్వాత దేవరకొండకు వెళ్తున్నప్పుడు ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేట్ గేటుమీద కాంగ్రెస్ కార్యకర్తలు యువజన నాయకులు చిక్కొండ సాయిరాం ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాలు నాయక్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం యువజన నాయకులు బాలు నాయక్ పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాలను అభివృద్ధి చేసి చూపిస్తానని, నా విజయానికి తోడ్పడిన యువజన నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ బుర్రి వెంకటయ్య గౌడ్, బుర్రి యాదయ్య గౌడ్, మాజీ సర్పంచులు కురుమేటి బజారు, గౌని జంగయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జాటావత్ హరినాయక్ హరి నాయక్, గౌస్ పాషా, దండేట్ కార్ నరేష్, యాచారం కాటం గౌడ్, యాచారం యాదయ్య గౌడ్, పోలమోని అయోధ్య, కొండ్రెడ్డి రాములు, నాదరి కుమార్, ఏకుల జంగయ్య ఏకరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.



మంత్రిని, ఎమ్మెల్యేని కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-శాలిగౌరారం

రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆదివారం శాలిగౌరారం జెడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు సర్పంచి మామిడికాయల జయమ్మ, అర్వపల్లి,నాగారం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎలక్షన్ మండల కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-శాలిగౌరారం



నూతనంగా ఎన్నికైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌ను ఆదివారం శాలిగౌరారం మండల ఎలక్షన్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో పాకాల సతీష్, యానాల లింగారెడ్డి, యానాల వీరారెడ్డి, కోనపాకుల పెద్ద వెంకన్న, కోనపాకుల చిన్న వెంకన్న తదితరులు ఉన్నారు.

'కిట్స్' విద్యార్థినులకు బంగారు పతకాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందిగామలో జరిగిన నాలుగో జాతీయ కుంగ్ ఫు కరాటే పోటి లలో బంగారు పథకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని బీటెక్ చదివే మొదటి సంవత్సరం విద్యార్థులు వైభవి, మనోజ కరాటే ఛాంపియన్షిప్ గోల్డ్ మెడల్ సాధించారు. ద్వితీయ బహుమతు లలో భాను ప్రసన్న ,రాణి వెండి పథకాలు సాధించారు. ఈ పోటీలలో పథకాలు సాధించిన విద్యార్థినీలను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ నాగేశ్వరరావు, కృష్ణారావు, వివిధ విభాగాల అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వాస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని వంద పడకల ప్రభుత్వానుపత్రిలో ఆదివారం రాష్ట్ర పౌరసరఫరాలు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు మహాలక్ష్మి కార్యక్రమం కూడా నిర్వహించి ప్రజలకు అవగాహన పెంపొందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ కరణ్ కుమార్ హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఎంపీపీ గూడెం శ్రీనివాస్ మఠంపల్లి ఎంపీపీ పార్వతీ కొండా నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి సాముల శివారెడ్డి పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం:మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏ ఎన్నికలలో అయినా గెలుపు ఓటములు సహజమని అంతమాత్రాన అధైర్య పడవలసిన అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు తనకు ఎన్నికల సమయంలో సహకరించిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు ఎక్కడైతే పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవలసిన అవసరం ఉందని తాను ఓటమిపాలైనప్పటికీ ప్రజలందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటానని గత నాలుగు సంవత్సరాల కాలంలో నియోజకవర్గస్థాయిలో అన్ని గ్రామాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలుసు అన్నారు ఎవరు ఎప్పుడు ఫోన్ చేసినప్పటికీ అందుబాటులో ఉంటాను అన్నారు సోమవారం మూడు గంటలకు పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి మండల పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజా ప్రతినిధులు పార్టీ బాధ్యులు కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో మరో రెండు బంగారు పతకాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి వేదికగా జరుగుతున్న అంతర విశ్వవిద్యాలయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023-24 ఆదివారం జరిగిన పోటీలలో 63 కేజీల విభాగంలో సాయి వికాస డిగ్రీ కాలేజ్ కోదాడ విద్యార్థి శివ లింగేశ్వర సాయి, ఎంజీయూకు ప్రాతినిధ్యం వహించి బంగారు పథకం సాధించారు. అలానే ఇతను లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ జలంధర్ వేదికగా జరగనున్న ఇంటర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఎంజియూ కు ప్రాతినిధ్యం వహించనున్నాడు.అలానే 73 కేజీల విభాగంలో సైతం శివ లింగేశ్వర సాయి బంగారు పతకం సాధించారు. ఇతనితో పాటు కోదాడ కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి మోక్షజ్ఞ సాయి, ఎస్ వేణుగోపాల్ సైతం ఇంటర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించారు. వీరందరూ జనవరి 24 నుండి 27 వరకు జరగబోవు అంతర- జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఎం.జి.యుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచి జాతీయ స్థాయిలో రాణించడం విశ్వవిద్యాలయానికి ఎంతో గర్వకారణం అని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అభినందించారు. విద్యార్థులు మరింత శ్రద్ధాశక్తులతో క్రమశిక్షణతో సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను మలచడంలో మరియు ప్రోత్సహించడంలో చొరవ చూపిస్తున్న



అధికారులను వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల వెంట ఎం జి యు స్పోర్ట్స్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, డా శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఉద్యమకారులకు సీఎం సరైన న్యాయం చేయాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో త్యాగాలకోర్చి అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనైనా సరైన న్యాయం జరగాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. ఆదివారం చిట్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎన్నో ఏళ్లు ఉద్యమం చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సరైన స్థానం లభించక భంగపాటు ఎదురయిందన్నారు. కనీసం పార్టీ సభ్యత్వాన్ని కూడా నోచుకోలేని పరిస్థితిలో ఉద్యమకారులు అవమానాన్ని ఎదుర్కొన్నారన్నారు. అయినప్పటికీ నకిరేకల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం ఉద్యమకారులను తట్టి నేనున్నానని భరోసా ఇచ్చి ప్రోత్సహించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఉద్యమకారులమంతా ఎంతో కృషి చేశామని అనుకున్నట్లే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తానని, 250 గజాల ఇంటి స్థలాన్ని అందజేస్తామని హామీ ఇచ్చి ఉద్యమకారుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపారన్నారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలాన్ని అందించి తమకు తగిన ప్రోత్సాహాన్ని కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కోనేటి యాదగిరి, సాగర్ల నరేష్, వెంకటరెడ్డి, గోలి మహేష్, కూరాకుల సురేష్, పాండు, మహంకాళి శీను, చిరగోని గణేష్, మెట్టు నరసింహ, మెట్టు గణేష్, మెట్టు రాకేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి ఘనస్వాగతం



మునగాలలో..

నవతెలంగాణ-మునగాల

కోదాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా భారీ మెజారిటీ తో గె లుపొందిన నలమాద పద్మావతి కి ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అ నంతరం ఆదివారం ఆమె హైదరాబాద్ నుండి కోదాడ కు వస్తున్నారు. ఈ సంద ర్భం గా మండలంలోని మాధవరం ము ఖ ద్వారం వద్ద వివిధ గ్రామాల ప్రజలు నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఆ మెను పూలమాలలతోసత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్ర భుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తాన ని ఆమె తెలిపారు.తనకు అఖండ విజ యం అందించిన మండల ప్రజలకు రు ణపడి వుంటానని చెప్పారు. మండలం లోని మౌలిక సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హా మీ ఇచ్చారు.తన గెలుపు కోసం అహ ర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో దాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,మునగాల ఎంపిపి.జడ్పిటీసీ లు ఎలకా బిందు నరేందర్ రెడ్డి, నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,పార్టీ మండల అధ్యక్షు లు కొప్పుల జైపాల్ రెడ్డి, మునగాల ఎంపిటిసి లు వుప్పుల రజిత జానికి రెడ్డి, కాసర్ల కల్పన శ్రీనివాస్, నాయకు లు కాసర్ల కోటేశ్వరరావు, దేవరం రామి రెడ్డి, భీంపంగు శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడరూరల్:

అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ఘన స్వాగతం ఆదివారం పలికారు. ఈ సందర్భంగా మాదారం నుండి కోదాడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో



కోదాదరూరల్‌లో..

రాములక్క పాటకు నృత్యాలు చేశారు. నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు సహకరించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, దేగ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.